విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com కర్నూలు, శుక్రవారం 10, అక్టోబరు 2025

ప్రపంచ ఆదర్శప్రాయుడు విప్లవ కారుడు చేగువేరా..

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: విద్యార్థి,యువతకు ఆదర్శప్రాయుడు, ప్రపంచ విప్లవ కారుడు చేగువేరా 57 వర్ధంతిని అనంతపురం పట్టణంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుళ్లాయిస్వామి మాట్లాడుతూ చే గువేరా ప్రపంచ వ్యాప్తంగా యువతి, యువకుల గుండెల్లో గొప్ప విప్లవ కారకుడుగా నిలిచారని నేటివరకు స్మరించుకుంటున్నారంటే చే గువేరా ఎంత గొప్ప వ్యక్తో నున్నారు. గురువారం చే గువేరా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు కుళ్లాయి స్వామి, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్, ఉమా మహేష్, నగర సహాయ కార్యదర్శి సమీర్ ,నాయకులు అఫన్, సుమన్, రాజు, కిషోర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

నోటీసులివ్వకుండా పేదల వ్యాపార దుకాణాలు తొలగించడం అన్యాయం

దుకాణాల తొలగింపు అడ్డుకున్న సీపీఐ, వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: అనంతపురం లోని కలెక్టర్ కార్యాలయనికి అతి దగ్గర ఉన్న పెన్నారు భవన్ ముందున్న పేదల దుకాణాలను ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తొలగించడం అన్యాయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రమణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ అధికారులు రోడ్డుకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారి దుకాణలను కూల్చడం అన్యాయమని ఇంకోసారి వారి జోలికి వస్తే మున్సిపల్ కార్యా లయాన్ని సిపిఐ ఇతర ప్రజా సంఘాల ఆద్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇలాంటి పరిణామాలు అనంతపురం నగరంలో ఎక్కడ జరిగినా పేదలకు సిపిఐ మద్దతుగా నిలుస్తుం దని పేర్కొన్నారు. పేదలకు అండగా వుంటామని గత ఎన్నికల సందర్భంగా కూటమి పెద్దలు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి పేదలు రోడ్డున పడే కార్యక్రమాలు చేపట్టడం మానుకోవాలని రమణయ్య కోరారు. ఆందోళన బలపడడంతో విధిలేని పరిస్థితుల్లో మున్సిపల్ అధికారులు వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కె.గాదిలింగ, వైసీపీ జిల్లా నాయకులు కె.వి.రమణ, మాజీ కార్పొరేటర్ లింగాల రమేష్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ఛైర్మెన్ ఓబిరెడ్డి తదితరులు ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతిరోజూ తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోండి

అధికారులను ఆదేశించిన మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండతో పాటు నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు కూడా ప్రతిరోజు కూడా తాగునీరు సరఫరా అయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. గురువారం అనంతపురంలో మంత్రి కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులు, ఉరవకొండ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజుమాన్ సక్రీన్ సంబంధిత అధికారులతో ఉరవకొండ నియోజకవర్గంలో త్రాగునీరు సరఫరాపై సమిక్ష నిర్వహించారు. అన్ని ఏరియాలో తాగునీరు నిర్ణీత సమయంలో సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేటప్పుడు అవసరమైన పైపులైను, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, కొళాయిలు తదితర అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని సమగ్రంగా తయారు చేయాలని ఆదేశించారు. నింబగల్లు ఎస్.ఎస్ ట్యాంకు పూర్తిగా నింపడానికి అవసరమైన పంపింగ్, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో సదరు సమ్మర్ స్టోరేజి ట్యాంకు నింపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రామీణ ప్రాంతంలో తాగునీరు సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

టపాసుల దుకాణాల వద్ద జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర-యాడికి : టపాసుల దుకాణాల వద్ద యజమానులు తప్పనిసరిగా అగ్నిప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని యాడికి మండల అధికారులు సూచించారు. గురువారం తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, సీఐ ఈరన్న, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, టపాసుల విక్రయదారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రతాపరెడ్డి, సిఐ ఈరన్న మాట్లాడుతూ టపాసుల విక్రయ కేంద్రాలు పూర్తిగా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని,పేలుడు పదార్థాల భద్రతకు సంబంధించిన నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వ్యాపారులు తమ కేంద్రాలలో అగ్నిమాపక పరికరాలు, ఇసుక, నీటి సీలిండర్లు తదితరాలను ఉంచుకోవాలని, విద్యుత్ సరఫరా తగిన జాగ్రత్తలతో నిర్వహిం చా లని సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని టపాసుల అమ్మకాలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ కిష్టప్ప, వీఆర్వో మధు, టపాసుల విక్రయదారులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-గుమ్మగట్ట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేరుతో ఆరోగ్య భీమాకు సంబంధించి బుధవారం మండల హెడ్క్వార్టర్ ప్రధాన కూడలి వద్ద ఎంపీడీఓ విజయరాములు, సూపర్వైజర్ శాంతమ్మ ఆదిభయమ్మ ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపు ధరలపై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయ రాములు మాట్లాడుతూ ఆరోగ్య బీమాపై ఆదా, మందుల ధరలు, వైద్య పరికరాలు తగ్గుదల గురించి వివరించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది కలసి ప్రాణాంతక ఆరోగ్య మందులపై జీఎస్టీ లేదని,గతానికి, ప్రస్తుతానికి మధ్య ఖర్చులు ఆదా వ్యత్యాసాల గురించి ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వరలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున, డిజిటల్ అసిస్టెంట్ రుషేంద్ర పాల్గొన్నారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి

ఎమ్మెల్యే బండారు శ్రావణి

విశాలాంధ్ర-తాడిపత్రి: వైయస్ జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని శింగమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్. రాజు, రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ పేర్కొన్నారు. గురువారం దేవళం పేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పట్టించినందుకు అనంతపురం జిల్లా కేంద్రంలోని బిఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వెదురుకుప్పం, దేవళం పేట అనే గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు అంటించడం, ప్రజాస్వామ్యానికి నిప్పట్టించినట్లేనని విమర్శించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి క్రూరత్వం తప్ప, మానవత్వం తెలియదన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు దళితులపై ఎన్నో దాడులు జరిగాయున్నారు. ప్రతిపక్షంలో ఉన్నా కూడా దళితులపై వివక్షత చూపడం దుర్మార్గమని చర్య అన్నారు. వైస్ జగన్మోహన్ రెడ్డికి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని లెక్కచేయని క్రూర స్వభావి అని అన్నారు. అంబేద్కర్ అన్న, అంబేద్కర్ ఆశయాలన్న లెక్కచేయని వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనధికార ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోండి

మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ

విశాలాంధ్ర-తాడిపత్రి: తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలోని అనధికార లే-అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ప్రజలకు తెలియజెప్పారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో శివరామకృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో గల అనధికారిక లేఔట్లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా ప్లాటుని రెగ్యులరైజ్ చేసుకోవడంతో 14 శాతం ఓపెన్ స్పేస్ చార్జెస్‌లో 50 శాతం రాయితీ పొందగలరన్నారు. ముఖ్యంగా ప్లాట్‌ను క్రమబద్దీకరణ చేసుకుంటే చట్టబద్ధత, భవన నిర్మాణ అనుమతులు, మున్సిపాలిటీ ప్రజలకు కల్పించే మౌలిక వసతులు పొందుట, భవిష్యత్తులో న్యాయబద్ధమైన లావాదేవీలు, చట్టపరమైన భద్రత లభిస్తాయన్నారు. అనధికార లే-అవుట్లలో కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ అప్లై చేయుటకు ఈనెల 23వ తేదీ గడువు ముగుస్తుంది. కావున సదరు విషయంపై సందేహాలు, సలహాలు, సూచనల కొరకు వార్డు సచివాలయం నందు తాడిపత్రి మున్సిపాలిటీలో గల పట్టణ ప్రణాళిక విభాగం అధికారి సుజాతను సంప్రదించాలన్నారు. ఈ గొప్ప సువర్ణ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1 రెడీ

విశాలాంధ్ర, అనంతపురం: నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ రెండు దశాబ్దాలుగా విజయవంతంగా కొనసాగుతున్న ఛానల్ జీ తెలుగు. అచంచలమైన అంకితభావంతో అలరిస్తూ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీ తెలుగు ఎదుగుదల కొనసాగుతూనే ఉంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం 'వసుధైవ కుటుంబం' నేపథ్యంతో మరింత వైభవంగా జరుగనుంది. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1, రెడ్ కార్పెట్ పై బుల్లితెర తారలు, వెండితెర ప్రముఖుల సందడి అక్టోబర్ 10, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు, ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మొదటి భాగం అక్టోబర్ 11, శనివారం సాయంత్రం 5 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుంది. జీ తెలుగు ఇరవై సంవత్సరాల ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఈ ఏడాది జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 వేడుక ఆసక్తికరంగా సాగనుంది. అక్టోబర్ 10, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రసారం కానున్న రెడ్ కార్పెట్ కార్యక్రమంలో అందంగా ముస్తాబైన టాలీవుడ్ తారలు, ప్రముఖులు, బుల్లితెర నటీనటులు, ప్రత్యేక అతిథులు సందడి చేయనున్నారు. అంగరంగ వైభవంగా జరగనున్న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ కార్యక్రమం మొదటి భాగానికి ఎనర్జిటిక్ యాంకర్స్ ప్రదీప్ మాచిరాజు- శ్రీముఖి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. ప్రదీప్ కామెడీ పంచ్‌లు, శ్రీముఖి ఆకట్టుకునే మాటల కలబోతతో ఈ కార్యక్రమం ఆహ్లాదభరితంగా సాగనుంది. జీ తెలుగు నటీనటులు తమ సీరియల్ కుటుంబాలతో కలిసి వేదికపైకి రావడంతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది.

పుట్లూరు సింగిల్ విండో అధ్యక్షులుగా గోవర్ధన్ రాజు

విశాలాంధ్ర-శింగనమల: పుట్లూరు మండల సింగిల్ విండో అధ్యక్షులుగా గోవర్ధన్ రాజు ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. 15 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో ఉంటూ పలు సామాజికసేవా కార్యక్రమాలలో పాలు పంచుకుంటూ తనదైన శైలిలో ప్రజలకు సేవలందిస్తున్నారు. పార్టీ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి పుట్లూరు మండల సింగిల్ విండో అధ్యక్షులుగా నియమించింది. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి ప్రజలకు సేవలందిస్తానన్నారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి నాకు సహకరించిన టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు,

పొగాకుకు యువత దూరంగా ఉండాలి

డీఎంహెచ్ఓ డా. ఈబి దేవి

విశాలాంధ్ర-అనంతపురం : జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ.బి. దేవి టోభాకో ఫ్రీ యూత్ కాంపెయిన్ 3.0ను జెండా ఊపి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం ప్రారంభించారు. అక్టోబర్ 9 వ తేదీ నుండి డిసెంబర్ 08వ తేదీ వరకు పొగాకు వ్యతిరేకంగా ప్రజల్లో ముఖ్యంగా యువతకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకు వాటి ఉత్పత్తులకు దూరంగా ఉంటూ క్యాన్సర్ వంటి భయానిక వ్యాధులు రాకుండా నివారించుకోవాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు ఏ రూపంలో వాడినా అది మానవాళి ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్ ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియ జేశారు. అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డా. యుగంధర్, పరిపాలన అధికారి గిరిజ మనోహర్, మలేరియా అధికారి ఓబులు, డెమో సిబ్బంది నాగరాజు, త్యాగరాజు, గంగాధర్, జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ శ్రీరాములు, ఎన్సీడీ సిబ్బంది ప్రేమ్ జిల్లా ఫ్లో రోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు, కిషోర్, శశి, మౌనిక పాల్గొన్నారు.

క్రీడల ద్వారానే మానసిక శారీరక ఆరోగ్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: క్రీడల ద్వారా మానసిక,శారీరక ఆరోగ్యం స్నేహ సంబంధాలు బలపడతాయని యువత విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మైభారత్ అనంతపురం విజన్ యూత్ అసోసియేషన్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉరవకొండ సంయుక్త ఆధ్వర్యంలో క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.ఆదినారాయణ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే. జయ మారుతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. వెంకట రాముడు, స్పోర్ట్స్ ఇంచార్జి ఎస్. నారాయణ స్వామి, కంప్యూటర్ అప్లికేషన్ అధ్యాపకులు ఏం. సుధాకర్, పీజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడలలో రాణించాలని పేర్కొన్నారు. యువత సామాజిక మాధ్యమాలకు అలవాటు పడి శారీరక శ్రమ చేయటం లేదు కనుక కనీసం రోజులో కొంత సమయం క్రీడలకు, శారీరక శ్రమ కోసం కేటాయించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడలలో గెలుపొందిన యువతకు కేంద్ర ప్రభుత్వం చే జారీచేసిన ప్రశంసా పత్రాలు, మెడల్స్ ట్రోఫీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో విజన్ యూత్ అసోసియేషన్ సభ్యులు పి.గోపి, అధ్యాపకులు యువతీ యువకులు పాల్గొన్నారు.

పుట్లూరు ఆదర్శ పాఠశాలలో పునుగుపిల్లి ప్రత్యక్షం ..

విశాలాంధ్ర-శింగనమల: పుట్లూరు ఆదర్శ పాఠశాలలో గురువారం పునుగుపిల్లి ప్రత్యక్షమైంది. ఉపాధ్యాయ సిబ్బంది తలుపులు తెరవగా పాఠశాలలో పునుగు పిల్లి కనపడటంతో వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు వెంటనే పుట్లూరుకు చేరుకుని పునుగు పిల్లిని తీసుకువెళ్లారు. అయితే పునుగుపిల్లి కనిపించడం చాలా అరుదని, ఇక్కడికి ఎలా వచ్చింది అంటూ స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం..



విశాలాంధ్ర-శింగనమల : మండలంలోని సి.బండమీద పల్లి గ్రామానికి చెందిన కాయల ఆదెప్ప(60) తండ్రి లేట్ వీర పాపన్న అను వ్యక్తి సెప్టెంబర్ 19వ తేదీన ఉదయం 7.30 గంటల సమయంలో ఇంటి నుండి బయటకువెళ్లి మరలా తిరిగిరాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. గాలించినా ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇవరికైనా ఇతని ఆచూకీ తెలిసిన శింగనమల సబ్ ఇన్స్పెక్టర్ 9346010580, శింగనమల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ : 93460 10558, కాయల ఆదెప్ప కొడుకు సతీష్ 9491944240 ఈ నెంబర్లకు తెలియజేయాలన్నారు.

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్

విశాలాంధ్ర-విడపనకల్లు : సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌ను ప్రజలంతా సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఎం.పి. హెచ్.ఈ.ఓ తిరుపాల్‌నాయక్ అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి.కొట్టాలపల్లిలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాధారణ మందులు, వైద్య పరికరాలపైన పన్నురేట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గణనీయంగా తగ్గించాయని, క్యాన్సర్/హెచ్ఐవి/టీబీ తదితర వ్యాధుల మందుల పైన పన్ను పోటు లేదని రోగులకు క్షుణ్ణంగా తెలియజేశారు.

ఏఎస్ఐగా పదోన్నతి.. సన్మానం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: స్థానిక పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నారాయణకు ఏఎస్ఐగా పదోన్నతి వచ్చినందుకు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, సిబ్బంది నారాయణకు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు ఈయన కసాపురం పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. హెడ్ కానిస్టేబుల్ గంగన్న, కానిస్టేబుల్ నాగరాజ్, రామాంజనేయులు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : రేషన్ డీలర్లు ఎలాంటి అక్రమాలకు పాల్పడినా చర్యలుతప్పవని తహశీల్దార్ మునివేలు హెచ్చరించారు. ఆయన గురువారం మండలంలోని గోవిందవాడ గ్రామంలో చౌక దుకాణాలను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. దుకాణంలో కేటాయింపులు, నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులను లబ్దిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇంటి వద్దకే వెళ్లి నిత్యావసర సరుకులు అందజేయాలన్నారు. వీఆర్వో సుజాత ఉన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ఆర్థిక ఆదా

విశాలాంధ్ర-పామిడి : కలెక్టరు ఓ.ఆనంద్ ప్రత్యేక సూచనల మేరకు పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 'సూపర్ జీ.ఎస్.టి - సూపర్ సేవింగ్స్' పేరిట ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా వైద్య పరికరాలు, మందులపై ప్రస్తుతం అమలు అవుతున్న జీ.ఎస్.టి (వస్తు, సేవల పన్ను) రేట్ల గురించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేజోష్ణ వైద్యాధికారి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా వైద్య రంగంలో సామాన్య ప్రజలు పొందుతున్న ఆర్థిక ఆదా (సేవింగ్స్) వివరాలను అధికారులు గణాంకాలతో సహా తెలియజేశారు. డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి, హెడ్ నర్స్ శివ కుమారి వివరించారు.

పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం ఆస్ట్రేలియా నుంచి వ్యాప్టెక్ ఉపాధ్యక్షులు న్యూబోర్న్ డీన్ సందర్శించారు. వ్యాప్టెక్ కంపెనీ వాళ్లు ఈ పాఠశాలకు 50 కంప్యూటర్లను అందజేశారు. పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. కంప్యూటర్ వినియోగం గురించి పిల్లలను ప్రశ్నలేసి వారి సమాధానాలతో చాలా సంతోషించారు. ఫైల్స్ తయారు చేయడం వాటిని, సేవ్ చేసుకోవడం, అప్లోడ్ చేయడం నేర్చుకున్నామని అభినందించారు. పాఠశాల హెచ్ఎం సుంకన్న, ఉపాధ్యాయులు రాధిక, రాజేశ్వరి, రజనీష్ ఫ్రైట్ సర్వీస్ లీడర్ ఇండియా, రాజీవ్ కాంబోజ్, గుత్తి ప్రధానోపాధ్యాయులు సుంకన్న, వ్యాప్టెక్ కంపెనీ ప్రతినిధులు ఉపాధ్యాయులు రాధిక, రాజేశ్వరి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన నీతి అయోగ్ బృందం

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని రాకెట్ల గ్రామంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రాన్ని, ఉరవకొండ 13వ కేంద్రాన్ని గురువారం నీతి అయోగ్ బృందం పరిశీలించారు. బాలింతలు, గర్భిణుల వివరాలను సేకరించారు. అంగన్వాడీ కేంద్రంతో పాటు, ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించినట్లు బృందం సభ్యులు అరవింద్ తెలిపారు. పిల్లల బరువు, వారికి ఇస్తున్న రేషన్ సరకుల సరఫరా వివరాలను సేకరించినట్లు తెలిపారు. సేకరించిన వివరాలను ఢిల్లీ నీతి అయోగ్ అధికారులకు పంపనున్నట్లు పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-యాడికి : మండలంలోని బోయరెడ్డిపల్లిలో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వం లక్ష్యంగా కృషి చేస్తుందని గురువారం ఏర్పాటుచేసిన గ్రామసభలో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో పెన్షన్లు, తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు గ్రామస్తులు తెలుపగా వారంలోపు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి మరమ్మతులు త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఇంజనీర్లు రాంగోపాల్ రెడ్డి యలంనాయుడును ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరురంగయ్య పాల్గొన్నారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కణేకల్లు : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించ సభ్యుల విభదాలతో రసాభాసగా జరిగింది. ప్రజాప్రతినిధులు. ఏ విషయమైనా ప్రథమ పౌరులకు తెలియజేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు, హనుమాపురం జయ రామ చౌదరి మాట్లాడుతూ ఒక జిన్నా ట్రాన్స్‌పార్మర్‌కు స్తోమతను బట్టి ఎక్కువ కనెక్షన్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. మండల కో ఆప్షన్ నెంబర్ చిన్న శర్మాస్ మాట్లాడుతూ కరెంట్ బిల్లులు ఇష్టానుసారంగా వస్తున్నాయని ప్రజా ప్రతినిధి పరిస్థితి ఇలా ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అని అధికారికి ప్రశ్నించారు. గ్రామాలలో తాగునీటి పైపులైన్‌ల లీకేజీలు అధికంగా ఉన్నాయని చెప్పినా పట్టించుకోవడంలేదని అధికారులు తీరుపై సభ్యులు మండిపడ్డారు.

సీజనల్ వ్యాధులు-స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ జాగ్రత్తలు పాటించండి

విశాలాంధ బ్యూరో-అనంతపురం: సీజనల్ వ్యాధులు పట్ల, స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోరారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ విభాగం మూడంచెల నిర్మాణం, సీజనల్ వ్యాధులు, డ్రగ్స్ పంపిణీ, ఆసుపత్రులలో పారిశుద్ధ్యం, రోగ నిర్ధారణ సేవలు, కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ, రైతు సేవా కేంద్రాల తనిఖీ, రైస్ మిల్లులకు ట్యాగింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ మొత్తం చెల్లింపుపై కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీసీలో కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డీఆర్ఓ ఏ.మలోల హాజరయ్యారు. ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు.

తక్కువ చక్కెర, నూనె వంటల ప్రదర్శన

విశాలాంధ్ర-కణేకల్లు : పోషణ మాసోత్సవ కార్యక్రమాల సందర్భంగా గురువారం కనేకల్ మండలంలోని 16వ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ నాగమణి ఆధ్వర్యంలో "తక్కువ కొవ్వు చక్కెర వంటల ప్రదర్శన" ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ నాగమణి మాట్లాడుతూ, "మన ఆహారంలో అధిక చక్కెర నూనె వాడకం వలన మధుమేహం, ఊబకాయం, హృదయ సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు వస్తున్నాయని వీటిని నివారించాలంటే తక్కువ చక్కెర, తక్కువ నూనె వంటలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు.

ఇసుక టిప్పర్ సీజ్

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని ఓబులాపురం గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. హీరేహాళ్ వైపు నుండి బళ్లారి వైపు వస్తున్న టిప్పర్‌ను ఆపి చెక్ చేయగా ఎటువంటి బిల్లులు లేకపోవడంతో టిప్పర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 10, అక్టోబరు 2025

ఎన్‌డీఏ ప్రభుత్వం మహిళా పక్షపాతి : మంత్రి సవిత

విశాలాంధ్ర-గోరంట్ల: ఎన్డీఏ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు, గురువారం గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని 1000 మంది విద్యార్థినీలతో భారీ ర్యాలీని మంత్రి సవిత, కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్‌లు శాంతి కపోతాన్ని ఎగరవేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వరకు కొనసాగి, మానవహారం చేసి, ప్రతిజ్ఞ చేశారు, మంత్రి మాట్లాడుతూ బాలికలు, మహిళలు ఏదైనా అనుకుంటే సాధించగలమని అన్నారు. ఎంతోమంది మహిళలు ఉన్నత స్థాయి పదవుల్లో ఉండడం జరిగిందని అన్నారు. ఏ రంగంలో అయినా మహిళల ప్రాధాన్యత ఉందని అన్నారు. అందుకని ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొని రావడం జరిగిందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళలకు ఆస్తిలో భాగం కల్పించడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల సాధికారతకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది ఉన్నా అంతమందికి పథకం చెందేలా చేయడం జరిగిందన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడాలని, అమ్మ పేరుతో మొక్కను నాటి సంరక్షించాలని అన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేసేందుకు మహిళలకు సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల చదువుకొని స్థాయిలను అధిరోహించాలని అన్నారు. విద్యతోనే అన్ని అందుతాయని అన్నారు. విద్యార్థినిలు పాఠశాలకు వెళ్లి చదువుకోవాలన్నారు.

చేనేత కార్మికుల సమస్యలపై మంత్రి సవితకి సీపీఐ వినతి

విశాలాంధ్ర-పెనుకొండ: సోమందేపల్లి చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు సిపిఐ నాయకులు చేనేత కార్మిక సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందించారు, సోమందేపల్లిలో చేనేత కార్మికులు నానాటికి పెరిగిపోతున్న ముడిసరకు ధరలతో పోటీపడుతూ నేసిన చీరకు గిట్టుబాటు ధర లేక చాలామంది ఈ వృత్తిని వదిలేసి ఇతర పనులకు వెళుతున్నారన్నారు. ప్రభుత్వం 164 మందితో సోమందేపల్లి మండలం కేంద్రంలో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేసిందని అందులో చేనేత కార్మికుల కంటే పవర్లూమ్ కార్మికులే ఎక్కువగా ఉన్నారన్నారు. చేనేత కార్మికులకు 40 సం,లకే కంటి చూపు సన్నగిల్లుతుంది. కావున 50 సం,లు నిండిన చేనేత కార్మికులకు చేనేత పెన్షన్ ఇవ్వాలని కోరారు. షరతులు లేకుండా లక్ష రూపాయల వరకు ముద్రా రుణాలు ఇవ్వాలని, ముద్రారుణాలు తీసుకున్న వారికి మార్జిన్ మనీ జమ అయ్యేటట్లు చూడాలని కోరారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సొంత ఇల్లు ఉన్న వారికే కాకుండా బాడుగ ఇళ్ళలో ఉన్నవారికి అనుబంధ(డోలు చుట్టడం, రంగులు అద్దడం, అచ్చులు అతకడం, వైడింగ్ చేయడం) వృత్తులు చేసుకునే వారు కూడా ఇవ్వాలని కో రారు. నేతన్న భరోసా రూ.25 వేలు ఇస్తామని సీఎం ప్రకటించడం చాలా సంతోషకరం, నేతన్న భరోసా (సొంత మగ్గం ఉన్న వారికే కాకుండా చేనేత కూలి పనిచేసే కార్మికులకు కూడా) త్వరగా అమలు చేయాలని కోరారు. మారుతున్న కాలానుగుణంగా కొత్త క్రొత్త డిజైన్ల కోసం) ఎలక్ట్రానిక్ జాబ్‌కార్డులు చేనేత కార్మికులకు 90 శాతం రాయితీతో మంజూరు చేయాలని, ప్రభుత్వం నుండి 3 సెంట్ల స్థలం ఇచ్చి వర్క్‌షెడ్ తో కూడిన ఇల్లు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని, చేనేత కార్మిక భవనానికి 10 సెంట్ల స్థలం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకుడు శ్రీరాములు, ఇతర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ముదిగుబ్బలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో నేటికీ కేవలం ఆరు పడకలే ఉండడం వల్ల అవి రోగుల సంఖ్యకు ఏమాత్రం సరిపోవడం లేదని సిపిఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ముదిగుబ్బలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెంటనే ఆ హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గురువారం ముదిగుబ్బ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ పాత ఆసుపత్రి భవనాన్ని పునర్నిర్మాణం పేరుతో తొలగించి ఎనిమిదేళ్లుగా ఇరుకైన గదుల్లోనే వైద్య సేవలు అందిస్తున్నారు. సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో అధిక రోగులు వస్తుండటంతో సకాలంలో వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేక కొందరు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కేవలం రికార్డులు పరిశీలించడం తప్ప సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ముదిగుబ్బ జనాభాకు తగ్గట్టు వెంటనే 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాధాకృష్ణ, తుమ్మల చిన్నప్ప, గంగిరెడ్డిపల్లి నాయుడు, కూచి ప్రభాకర్ నాయుడు, ఆదెబ్బ, శంకర, ఎం.మధు, భాస్కర, ఎల్.వెంకటరాముడు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో నేరాలను నియంత్రిస్తాం..

పోలీసులు తప్పు చేస్తే సస్పెన్షన్ : ఎస్పీ.

విశాలాంధ్ర-పుట్టపర్తి: అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో నేరాలను నియంత్రిస్తామని ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మడకశిర,అమరాపురం ,గుడిబండ, ఆగలి, మడకశిర అప్ గ్రేడ్, రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్లో, మడకశిర పరిధిలో ఉన్న అమరాపురం, రొళ్ల, అగళి, గుడిబండ పోలీసు స్టేషన్లను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, లాకప్ గదులు, కమాండ్ కంట్రోల్ రూమ్ మహిళా హెల్ప్ డెస్క్,స్టేషన్ పరిసరాలు, పట్టుబడిన వాహనాలను పరిశీలించారు. దేశంలో ఉన్న పెండింగ్ కేసులు రికార్డులను పరిశీలించారు. అనంతరం మడకశిర పోలీస్ స్టేషన్లో ఎస్పీ మీడియాతో మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దుల్లో ఉన్న మడకశిర ప్రాంతంలో ఎలాంటి నేరాలకు అవకాశం ఉంది? క్షేత్రస్థాయిలో వాటికి గల కారణాలను విశ్లేషించి, ఆయా నేరాలను అరికట్టడానికి పక్కా ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. మడకశిర పట్టణంలో 32 అధునాతన సీసీ కెమెరాలు అమర్చామన్నారు. వీటి సహాయంతో నేరస్తులను గుర్తించడం సులభతరమవుతుందన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో ఎక్కడో హత్య చేసి, కర్ణాటక సరిహద్దు ఉండడంవల్ల మృతదేహాన్ని ఇక్కడ పారవేయడం వంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయన్నారు. ఇటువంటి వాటిపై కూడా దృష్టి సారిస్తున్నామన్నారు. త్వరలో పంచాయతీ ఎన్నికలు ఉన్నందున శాంతి భద్రతల పరిరక్షణ, గ్యాంబ్లింగ్, మట్కా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే కదిరి, హిందూపురం పోలీస్‌సర్కిల్ పరిధిలో గంజాయి కార్యకలాపాల నియంత్రిస్తామన్నారు.

భారీ వర్షాలతో 20 కుటుంబాలు జలమయం

బియ్యం, నిత్యాసర వస్తువులు నీట మునిగి తీవ్ర నష్టం

బాధితులను పరామర్శించిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-బత్తలపల్లి: బుధవారం రాత్రి కురిసిన ఆకస్మిక వర్షం కారణంగా బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామంలోని దళితవాడలో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. రహదారి మరమ్మత్తుల పనుల కారణంగా నీరు పక్కకు మళ్లించే సరైన దారి లేకపోవడంతో వరద నీరు నేరుగా ఇళ్లల్లోకి ప్రవేశించింది. ఈ కారణంగా 20 కుటుంబాలు నీట మునిగితీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లల్లో మోకాళ్ళ లోతు వచ్చిన నీటిలో నిల్వ ఉన్న బియ్యం, నిత్యాసర వస్తువులు తడిసి ముద్దయ్యాయి. ఇల్లు గడవడానికి ఉపయోగపడే నిత్యవసర వస్తువులు నిరుపయోగంగా కావడంతో బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీపీఐ పార్టీ నాయకులు ముసుకు మధు, కమతం కాటమయ్య , మండల కార్యదర్శి బండల వెంకటేష్ గురువారం సాయంత్రం దళితవాడకు చేరుకుని స్వయంగా నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం రహదారి పనులు నిర్లక్ష్యంగా జరగడం వల్లనే ఈ నష్టం సంభవించిందని, ప్రభుత్వం వెంటనే ఈ 20 కుటుంబాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి దక్షిణ ఆర్థిక సాయంతో పాటు నిత్యాసర కిట్లను ఉచితంగా అందించాలి, లేనిపక్షంలో సిపిఐ పార్టీ తరఫున పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం కార్యదర్శి ముసుగు మధు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాకమయ్య, సిపిఐ మండల కార్యదర్శి బండలు వెంకటేశు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుళ్లాయప్ప, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఓబులేష్, గుండాల ఓబులేష్, బ్రహ్మ, పూల రవికుమార్, ఎర్రం శెట్టి రమణ, గుర్రం వెంకటనారాయణ, సాకే భాగ్యమ్మ, కుమారి, లక్ష్మీదేవి, సాకే నారాయణమ్మ, లక్ష్మీనారాయణ, ఈశ్వరయ్య, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోనసీమ జిల్లా అంగర గ్రామ 1600 కార్మికులకు ఆదుకోండి

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలా నారాయణస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో శ్రీ గణపతి చేనేత సహకార సంఘం ఈ చేనేత సహకార సంఘం 19977 సం. ప్రారంభమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అనేక అవార్డులు అందుకున్నది. ఈ సహకార సంఘంలో దాదాపు 1600 మంది కార్మికులు పనిచేస్తున్నారు, వారికి ప్రభుత్వం నుండి పావలా వడ్డీ 61లక్షలు, 30 శాతం రిబేటు 89లక్షలు, త్రిట్ ఫండ్73లక్షలు, యార్న్ సబ్సిడీ 73 లక్షలు, ఆప్కో ద్వారా ఒక కోటి రూపాయలు.మొత్తం కలిపి మూడు కోట్ల 84 లక్షల రూపాయలు ఆ సహకార సంఘానికి రావాల్సి ఉందన్నారెు. ప్రభుత్వం నుండి వారికి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసి వారికి న్యాయం చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చారు, చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీరాములు చేనేత కార్మిక సంఘం సోమందేపల్లి మండల కమిటీ సభ్యులు దేవాంగం వెంకటేశు దాసరి సుధాకర్ కొత్తపల్లి బెస్త కిష్టప్ప కురుబ శ్రీనివాసులు ఈడిగ నాగరాజు సాయి నగర్ గోవిందప్ప పట్టేకిర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ పోటీల్లో సత్తా

విశాలాంధ్ర-ధర్మవరం: షూటింగ్ బాల్ పోటీలలో రిషి విద్యాలయ విద్యార్థి సత్తా చాటిందని పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మా పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఎస్ వి. సిరి, వై.శాలిని, పి. షణ్ముఖ కుమార్ రెడ్డి రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైందని, గత నెల 25, 26వ తేదీలలో కర్నూలులో నిర్వహించిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొని మా విద్యార్థులు సత్తా చాటారన్నారు. కర్నూలు మాజీ ఎంపీ వెంకటేష్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారన్నారు. మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని, క్రీడలు ఆడటం పట్ల నిజ జీవితములో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే తత్వం అలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్, సిఏఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో. రంగారెడ్డి పాల్గొన్నారు.

పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్

విశాలాంధ్ర-ధర్మవరం: పేద, మధ్యతరగతి వర్గాలకు, వ్యవసాయ, వ్యాపార రంగానికి సూపర్ గిఫ్ట్ ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిందని ముఖ్య అతిథిగా విచ్చేసిన పుట్టపర్తి అసిస్టెంట్ కమిషనర్ చందు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సురేష్ కుమార్, జిఎస్టిఓ. అమర్నాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎల్‌పి సర్కిల్ లోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో జీఎస్‌టి సంస్కరణల గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఏ వస్తువు కొన్నా తప్పకుండా ఇన్వాయిస్ బిల్ తీసుకోవాలని జీఎస్‌టి 2.ఓ సెప్టెంబర్22, 2025 నుంచి మొదలైందన్నారు. జీఎస్‌టీ సంస్కరణల గురించి చర్చించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు రామాంజనేయులు, దేవదానం నరేష్, కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, అధ్యాపకులు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యశించాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని. ఆఫ్ గ్రేట్ సిఐ మారుతి శంకర్, తెలిపారు. చైతన్య పాఠశాలకు వెళ్తున్న విద్యార్థినీలను ఆయన పలకరించి పలు విషయాలపైన అవగాహన కల్పించారు మహిళలు చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు మహిళల పైన దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పన్నారు. అలాగే కొత్త చెరువులో నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న సీసీ కెమెరాలకు మరమ్మత్తులు చేయించి వాటిని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. బంగారు షాపులో ఉన్న యజమానులను తప్పనిసరిగా దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా దొంగ బంగారం తీసుకువస్తే అలాంటి వాటిని తీసుకోవద్దని ముందస్తుగా సూచించారు. ట్రాఫిక్‌ను నియంత్రిస్తామని తెలిపారు.

నీటి సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-కదిరి : మున్సిపల్ పరిధిలోని ప్రజలకు రెండు రోజుల పాటు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ మేనేజర్ ఆరిఫ్ అలీ తెలిపారు.పార్నపల్లి నుండి సరఫరా అయ్యే పైపు లైన్లు మరమ్మతులకు గురి కావడంతో అంతరాయం ఏర్పడిందని పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

పొగాకు వద్దు - జీవితం ముద్దు

విశాలాంధ్ర-కదిరి: పొగాకు వద్దు - జీవితం ముద్దు అని డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. నాగేంద్ర నాయక్ తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ పొగాకు నియంత్రణలో భాగంగా కూతగుళ్ల గోవింద్ రెడ్డి మున్సిపల్ హై స్కూల్ విద్యార్థుల కలిసి ర్యాలీ నిర్వహించారు. పొగాకు వాడడం వలన వచ్చే ఆరోగ్య సమస్యలపై. వివరించారు. యువకులలో పొగాకు వాడడం వల్ల ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు(క్షయ, నిమోనియా,క్యాన్సర్) వంటి వ్యాధుల బారిన పడకుండా దుర అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. డా.జ్యోష్న, హెచ్‌ఎం ప్రభాకర్ నాయుడు, విద్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక చదువుతో ఎదుగుదల

విశాలాంధ్ర-నంబులపూలకుంట : అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోఘనంగా ర్యాలీ నిర్వహించారు. బాలికా శక్తి- దేశశక్తి, బాలిక చదువుకుంటే కుటుంబం ఎదుగుతుంది వంటి నినాదాలతో చిన్నారులు ప్రజలను ఆకట్టుకున్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నరసమ్మ ఆధ్వర్యం వహించగా, మండల విద్యా అధికారి గోపాల్ నాయక్, హెచ్.ఎం. మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఔషధాలపై జీఎస్టీ తగ్గించడం పేదలకు వరం

విశాలాంధ్ర-పుట్టపర్తి : కేంద్రం ఔషధాలపై జిఎస్టి తగ్గించడం పేదలకు వరమని డీఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం పేర్కొన్నారు.గురువారం ఎనమలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ మెడికల్ దుకాణదారులు, ఏఎన్ఎంలు, ఆశాలకు పేద మధ్యతరగతి వినియోగించే మెడికల్ డ్రగ్స్‌పై జీఎస్టీ తగ్గిన విషయాలు తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టి చాలా వరకు మెడికల్ డ్రగ్స్ పై తగ్గించడం జరిగిందన్నారు. 18 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గించారన్నారు. క్యాన్సర్ డ్రగ్స్ పై జీరో పర్సెంట్ జీఎస్టీ చేయడం పేదలకు ఎంతో ఊరటనిచ్చే విషయమన్నారు. కన్స్యూమర్లు మందులను కొనేటప్పుడు పాత ట్యాక్స్ కాకుండా కొత్త ట్యాక్స్ వేసి బిల్లు ఇవ్వమని దుకాణదారుల వద్ద అడగాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కళ్యాణ చక్రవర్తి, కౌన్సిలర్ నాగమణి, వైద్యాధికారులు గాయత్రి, భవ్య యాదవ్, సిహెచ్ఓ శివరాం, సూపర్వైజర్ చంద్రకళ, ఫార్మసిస్ట్ శంకర్, కౌన్సిలర్ వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ట్రైన్స్ నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని 7వ వార్డు కేశవనగర్‌లో పలు వీధులలో ట్రైన్స్ నిర్మాణ పనులను ఆకస్మికంగా మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ నిధులు కింద రూ.10 లక్షల వ్యయంతో ఈ నిర్మాణ పనులు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అక్కడి స్థానిక ప్రజలతో మాట్లాడి పనుల నాణ్యతను కూడా వారు పరిశీలించారు. ప్రజల అవసరాలను తీర్చేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు. ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ధర్మవరం ఏరియా హాస్పిటల్‌లో సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌డిఓ మహేష్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, డీఎంహెచ్ఓ డా.ఫైరోజ్ బేగం, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. తిపేంద్ర నాయక్, అలాగే వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. హరీష్ బాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశగా అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం ద్వారా ప్రతి ఒక్క వస్తువు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోంది అని తెలిపారు. వైద్య పరికరాలపై జీఎస్టీని 18 శాతమునుండి 5 శాతానికి తగ్గించడం, ఆరోగ్య సేవల వ్యయాన్ని గణనీయంగా తగ్గించే చర్య అని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల ఆసుపత్రులు తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్య పరికరాలు కొనుగోలు చేయగలుగుతాయి అని తెలిపారు.

గర్భిణులకు ఉచితంగా పౌష్టికాహారం

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక ప్రాథమిక వైద్యశాలలో రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతులకు, ఆశా వర్కర్లకు వైద్య సిబ్బందికి మొత్తం 140 మందికి పౌష్టికాహారం ఏర్పాటు చేశారు. ట్రస్ట్ సభ్యులు మన్సూర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల నుండి వైద్య పరీక్షల కోసం వస్తున్న గర్భిణులకు భోజన సదుపాయం కల్పించామని తెలియపరిచారు. తలుపులవాసి బొజ్జ జనార్ధన తమ్ముడు బొజ్జ శ్రీకాంత్ తన వంతు సహాయం చేశారని ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యఅతిథిగా మండల పంచాయతీరాజ్ ఏఈ షేక్ అఖిలాభాను, మండల హౌసింగ్ హౌసింగ్ ఏఈ భాను ప్రకాష్, వైద్య అధికారి గయాజ్ అలీ ఖాన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అమడగూరులో మెరిసిన ఆణిముత్యం

విశాలాంధ్ర-అమడగూరు : మారుతీపురం గ్రామానికి చెందిన రామ లక్ష్మమ్మ, శ్రీనివాసులు దంపతుల కుమార్తె అజ్జే రజని బెంగళూరులోని విద్యాలయంలో తెలుగు విభాగం 2024 బ్యాచ్‌లో 9.3 శాతం మార్కులు పొంది బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈమె చిన్నగానపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి, అమడగూరులో ఇంటర్ ప్రభుత్వంజూనియర్ కళాశాల విద్యనభ్యసించి. డిగ్రీ ఒడిసిలో చదివారు ప్రోత్సహించిన తల్లితండ్రులు, గురువులు అందరికి నమస్కారాలు తెలియజేసింది.

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గడిబండ : మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రజల కోసం గురువారం ఆధార్ కేంద్రాన్ని తహశీల్దార్ శ్రీధర్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు ఆధార్ కార్డులో చేర్పులు, మార్పులు పుట్టిన తేదీ తదితర వాటిని మార్పులు చేసుకోవాలని కోరారు. డిప్యూటీ తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, భూ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

విశాలాంధ్ర-లేపాక్షి : వ్యవసాయ భూమిలో పంటల మార్పిడితో పాటు నాణ్యమైన విత్తనాలను సాగు చేసినప్పుడే రైతన్నలు మంచి దిగుబడి సాధిస్తారని వ్యవసాయ నిపుణులు పేర్కొన్నారు. గలీబిపల్లి గ్రామంలో గురువారం పెన్నా సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ పొలంలో రైతులు ఒకే పంట వేయకుండా పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడులు వచ్చి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాడని అన్నారు. గలీబిపల్లి గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి అనే రైతు ఎకరా పొలంలో పెన్నా 750 అనే విత్తనాలు వేయడంతో అధిక దిగుబడి వచ్చిందని అన్నారు. రైతులు బాలకృష్ణరెడ్డి, సుధా, నారాయణరావు, రామాంజినేయులు పాల్గొన్నారు..

తాగునీటి కోసం సచివాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-కదిరి : మండలంలోని కుమ్మరవాండ్లపల్లిలోని హమాలి కోటర్స్‌లో తాగునీరు అందించాలంటూ సచివాలయం వద్ద ధర్నా పెద్దఎత్తున మహిళలు ధర్నా నిర్వహించారు. హమాలి కోటర్స్‌లో 500 కుటుంబాల ప్రజలుండగా పంచాయతీ బోరు పని చెయ్యక పోవడంతో వారం రోజుల నుండి నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, స్పందించి ట్యాంకర్ల ద్వారా నీరు అందించారు. కాలనీవాసులు సిపిఎం పార్టీ నాయకులు సాంబశివ, నారాయణ, దివాకర్, హరినాయక్, గణేష్ నాయక్ కాంతమ్మ, భారతి, పుష్పావతి లక్ష్మీదేవి, శ్రీదేవి భాయ్, షాహినా, సుమియా, మహేశ్వరి లక్ష్మీబాయి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పివీఎస్ స్కూల్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-ముదిగుబ్బ: అనంతపురంలోని ఆర్ట్స్ కాలేజీలో మంగళవారం నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలోని అండర్ 14 హ్యాండ్‌బాల్ సెలెక్షన్ పోటీలలో, స్థానిక ప్రీవియస్ పాఠశాల విద్యార్థి కె. ముఖేష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. పాఠశాల చైర్మన్ పీవీ నాయుడు మాట్లాడుతూ ముఖేష్ రాష్ట్ర స్థాయిలో మాత్రమే కాకుండా భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటాలని మా ఆకాంక్ష" అని తెలిపారు. పిఈటి జ్యోతి యాదవ్, ప్రిన్సిపాల్ మనీషా ముఖేష్‌కు అభినందనలు తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర-నల్లమాడ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఎంపీడీఓ జి.శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఆహారం అందిస్తున్నారా లేదానని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి..

విశాలాంధ్ర-రొళ్ల: జీవితంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి ప్రధానోపాధ్యాయుడు రవికృష్ణ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భదిలిపై వెళ్లిన ఉపాధ్యాయులు గురుమూర్తి చిన్నప్పయ్య,రమేష్ బాబు ఖాదర్ వలి శ్రీనివాస్ రెడ్డి, రోహిణి స్వరూపరాణి, ప్రభాకర్, గంగప్ప శ్రీనివాసులు, నరసింహమూర్తిలను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యంజారప్ప ఉపాధ్యాయులు మహాదేవప్ప,రెడ్డప్ప వనజమ్మ, శ్రీనివాసులు విద్యాకమిటి చైర్మన్ నాగరాజు,విద్యార్థులు పాల్గొన్నారు..

బలవంతపు భూసేకరణ ఆపాలి

విశాలాంధ్ర-హిందూపురం : మండలంలోని చలివెందుల, రాచపల్లి, మినకుంటపల్లి, బాలంపల్లి, చెర్లోపల్లి, జంగాలపల్లి, మలుగూరు, బీరేపల్లి గ్రామాలలో రైతుల వద్ద నుండి బలవంతపు భూ సేకరణ ఆపాలని, గురువారం హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జ్ టిఎన్. దీపిక, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేశారు. పార్టీ రాష్ట్ర అనుబంధం విభాగ నాయకులు, జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

పంచాయతీ భూమిని కాపాడండి

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కోడూరు పంచాయతీ పరిధిలో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణదారులకు నోటీసులు జారీ చేసి పన్ను వసూలు చేయాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు, గురువారం కోడూరు పంచాయతీ పరిధిలోని దుకాణాల స్థలాలను పరిశీలించి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఇష్టారాజ్యంగా ఆక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ప్రతి దుకాణదారునికి నోటీసులు జారీ చేయాలని, సొంత భవనాలు నిర్మాణం చేసుకొన్నను అవి పంచాయతీ పరిధిలోనే ఉండాలని, పంచాయతీకి పన్నులు చెల్లించాలన్నారు, ఈ విషయంపై కలెక్టర్, డీపీఓలకు విషయాలు తెలియజేసి ముందుకు వెళతామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, కార్యదర్శి భాస్కర్, నాయకులు పందిపర్తి గంగాధర్, లింగప్ప, కిష్టప్ప, మీసేవ సూరి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రైతును రక్షించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండల పరిధిలోని వంగంపల్లి దగ్గర పాత బ్రిడ్జి పైన ఆ గ్రామానికి చెందిన రైతు వెంకటేశు, ఆ బ్రిడ్జిపైన మొక్కజొన్నలు ఆరబోశారు అయితే బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వంగ పేరునది ఉదయం వేగంగా ప్రవహించడంతో ఆ రైతు మొక్కజొన్నలను ట్రాక్టర్ సహాయంతో బయటకు తరలిస్తుండగా వంగ పేరులోకి ఒక్కసారిగా బోల్తా పడింది దీనితో గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని జేసీబీ సహాయంతో తాళ్లు కట్టి రైతులను ట్రాక్టర్లను బయటకి తీసి వారిని రక్షించారు. ఇందులో ఉన్న మొక్కజొన్నలు 14 కింటాలు నదిలో కొట్టుకొని పోయాయి. దీంతో రైతు 30 వేల రూపాయల వరకు నష్టపోయారు. సంఘటన స్థలాన్ని సిఐ మారుతి శంకర్, పరిశీలించారు.

నేటి నుండి స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ నాయకుల బంద్

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 10వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్ చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ అధ్యక్షులు కే.విజయ్ కుమార్, కార్యదర్శి సిహెచ్. అవినాష్, ఉపాధ్యక్షులు ఎస్వీఎల్. నారాయణరావు, టి. చంద్రమౌళీశ్వర రావు, కోశాధికారి నాగ మల్లేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ నెట్వర్క్ ఆసుపత్రుల నడక కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు అందిస్తున్నా రావలసిన బకాయిలు సుమారు 2 వేల700 కోట్లు పై మాటేనని ప్రభుత్వాన్ని కలిసి పలుమాలు విన్నవించిన, అదిగో, ఇదిగో, చేస్తామని చెప్పి చేతులు దులుపుకుంటున్నారని, అందుకే ఈనెల 10వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. తాము కలెక్టర్లకు, ఎమ్మెల్యేలకు, మంత్రులను ,ఎంపీలను కలిసి తమ ఆవేదన వినిపించినా కూడా ఫలితం లేదని బాధను వ్యక్తం చేశారు. అయితే తమ ఆందోళన కారణంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదన్న ఉద్దేశంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వాన్ని చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత యూనిఫాం పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక కే. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1997-2000 సంవత్సరాల మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు ఎన్.నాగభూషణం, పి. కుళ్ళాయప్ప, ఆర్. చిన్న వెంకటేశులు డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా కొత్త యూనిఫాం పంపిణీ చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థు లందరూ మంచి స్థాయిలో సిరపడ్డారనిటీ దాదాపు 2000 పైచిలుకు అప్పటి విద్యార్థులు ఈ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో అధ్యాపక వృత్తిలో పని చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ఫిజిక్స్ లెక్చరర్ ఎస్.పావని సంధానకర్తగా వ్యవహరించారు. డా.ఎస్. షమీఉల్లా, డా.బి. గోపాల్ నాయక్, ఎం.భువనేశ్వరి, హైమావతి, యం. పుష్పావతి, బి. ఆనంద్, యం.సరస్వతి, పాల్గొన్నారు.

ఓటు చోర్-గద్దె చోడ్‌లో సంతకాల సేకరణ

విశాలాంధ్ర-ధర్మవరం : ఓట్ చోర్-గద్దె చూడు కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం పట్టణంలో కొనసాగింది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం లక్షలదిగా అక్రమ ఓట్లు చేర్పు ప్రక్రియ దిగ్విజయంగా నడిపిస్తుందని ప్రజల హక్కులను కాలరాసే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని ఎందుకు నిదర్శనమే ఈ ఓట్ చోర్ ప్రక్రియ అని తెలిపారు. 2029లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని చేసే వరకు కష్టపడి పనిచేస్తామని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 10, అక్టోబరు 2025

జీఎస్టీ సంస్కరణ ఫలాలు ప్రతి కుటుంబానికి అందాలి

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-గోరంట్ల: పేద,మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం, ప్రతి కుటుంబానికి రూ.15వేలు వరకు ఆదా అవుతుందని రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రిఎస్. సవితమ్మ అన్నారు, గోరంట్ల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మ మాట్లాడుతూ భారతదేశం అందరిలో అగ్రగామిగా ఉండాలని, భారతదేశం అన్నిట్లో ముందుండాలని కోరుకున్న మన దేశ ప్రధానమంత్రి బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ అన్ని రంగాల్లో ముందుండాలని గొప్ప నిర్ణయంతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం వల్ల రాష్ట్రానికి రూ.8 వేల కోట్ల భారం పడుతుందని అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జీఎస్టీ ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ కు నాంది అని అన్నారు. ప్రతి ఉత్పత్తిలోనూ పేద ప్రజలకు ఆదావుతున్నదని అన్నారు. ఔషధ మందులపై, ప్రాణాంతక మందులపై జీఎస్టీ ద్వారా ఎంతో ఆదా అవుతుందని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా లబ్ధి పొందాలని అన్నారు,జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జీఎస్టీ లో స్లాబులు తగ్గింపు కారణంగా ప్రజలు నిత్యం ఉపయోగించే టూత్ పేస్ట్ నుండి ఏ .సి. వరకు అదేవిధంగా రైతులు వినియోగించే సాగు పరికరాల నుండి ట్రాక్టర్ వంటి పెద్ద వస్తువుల వరకు అన్నిరకాల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు వినియోగించే ఔషదాలు జీఎస్టీ నుండి మినహాయించారన్నారు. వీటిని ప్రజలకు తెలియజేసి, జీఎస్టీ లబ్దిని ప్రతీ కుటుంబం సద్వినియోగం చేసుకునేలా నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వైద్యాధికారులు, తాసిల్దార్ మారుతి ప్రసాద్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి అన్ని గదులను పరిశీలించి వైద్యులకు, అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో చెత్త నుండి సంపద సేకరణ తయారు సిబ్బంది, డిపిఓ సమత, తాసిల్దార్ మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్త కళల డైరెక్టర్ పులేరు సోమ శేఖర్, నాయక్, రామచంద్ర రెడ్డితో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిమ్మల శ్రీధర్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గవర్నమెంట్ హాస్పిటల్) నందు సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మకి కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కి శాలువా కప్పి, వినాయక చిత్ర పటాన్ని బహుకరించి పూల మాలలు శాలువాలతో నిమ్మల శ్రీధర్ ఘనంగా సత్కరించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆవరణలో కలుపుమొక్కల ఎక్కువగా ఉన్నందువలన విష సర్పాలు ఎక్కువ అయ్యాయి అని, మెడికల్ ఆఫీసర్ ఆఫ్తాబ్ సార్ అభ్యర్థన మేరకు జెసిబి తో తన సొంతనిధులతో ఆవరణం క్లీనింగ్ చేయించిన గోరంట్ల మండల టీడీపీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్ని రాష్ట్ర మంత్రి సవితమ్మ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ నిమ్మల శ్రీధర్ ని అభినందించారు, అలాగే నిమ్మల శ్రీధర్ మినిస్టర్ సవితమ్మని కలెక్టర్ ని ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కొరకు గ్రాంట్ ని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు, కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు బోయలక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సంతోష్, సురేష్, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, సర్పంచ్ సరోజ నాగే నాయక్,నరేష్, వేణు , జయరామ్,మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, కన్నరెడి, డాక్టర్ వినోద్ కుమార్, డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, కురుబ మహేంద్ర, మల్లికార్జున, మామిడి కాయల హరి ప్రసాద్, రోహిత్, శ్రీకాంత్, అమానుల్లా, రఫీక్ , కలిమ్ ఖాన్, గంగంపల్లి సుబహాన్, ప్రతాప్ నాయుడు, మహేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదానం చేయుటలోనే సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: అన్నదానం చేయుటలోనే నిజమైన సంతృప్తి ఉంది అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, మాజీ అధ్యక్షులు వైకే శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సహాయకులకు దాదాపు 200మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఈ అన్నదాన కార్యక్రమానికి దాతగా కీర్తిశేషులు బోనాల పుల్లమ్మ ,వెంకటనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు పుల్లయ్య వ్యవహరించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కంటి వైద్య అధికారి ఉరుకుందప్ప ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిప్పేంద్ర నాయక్ మాట్లాడుతూ యువర్స్ ఫౌండేషన్ వివిధ సేవలను కొనసాగిస్తుందని, ఈ సంస్థను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని తెలిపారు. అనంతరం యువర్స్ ఫౌండేషన్ వారికి ప్రభుత్వ ఆసుపత్రి తరఫున కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కేతా లోకేష్, రమేష్ బాబు, సత్రశాల మల్లికార్జున,, ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలో ఉన్న కస్తూరి గాంధీ పాఠశాల ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో, మండల స్థాయి అంతర్జాతీయ బాలిక దినోత్సవం "బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మండల స్థాయి అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాలికల సంక్షేమం కోసం, వారి చదువుల కోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం బేటీ బచావో, బేటీ పఢావో (ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లలకు చదువు చెప్పండి) భ్రూణహత్యల నిర్మూలించాలని, బేటీ బచావో బేటీ పఢావో పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం యువతులను రక్షించడం, ఆదుకోవడం, విద్యను అందించడం గురించి అవగాహన పెంచడం, బాల్య వివాహాలను నివారించడం , గృహ హింసతో పాటు సంబంధిత శారీరక , మానసిక వేధింపుల నుండి ఆడపిల్లల భద్రత కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ సీ.ఐ. కరీముల్లా, ఐసిడిఎస్. సూపర్వైజర్లు అనిత, సరస్వతి, అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది, కస్తూరిబా పాఠశాల ఎస్ ఓ, ఉపాధ్యానీయులు, విద్యార్థినీయులు పాల్గొన్నారు.

చక్కటి కంటి చూపుకు చిట్కాలు అమలు చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: చక్కటి కంటి చూపుకు చిట్కాలను తప్పనిసరిగా అమలుచేసి కంటి వెలుగుతో ఉండాలని రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి, గంటి వైద్యాధికారి సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు కంటిచూపు పట్ల పాటించవలసిన విధి విధానాలపై వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో మహేష్ తో పాటు జిల్లా డీఎంహెచ్వో పై రోజా బేగం, ప్రస్తుత జిల్లా అంతత్వ నివారణ అధికారిని అనురాధ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ తన సర్వీసులో కంటిచూపు పట్ల 11 చిట్కాలను, వీడియో క్లిప్పింగ్స్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ఏవో ఉదయభాస్కర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తాం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ వైద్య విద్య చదువుకోవడానికి అడ్డుగా ఉన్న 107, 108 జీవోలను రద్దు చేయాలని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బొమ్మనహాల్లో విలేకరులతో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభంలో ఉన్న17 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.

శాంతి భద్రతలపై నిఘా ఉంచండి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆకస్మికతనికి నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఉండాలని స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ డి.ఎస్.పి నర్సింగరావు, మడకశిర సీఐ రాజ్ కుమార్,స్థానిక ఎస్సై రాజకుల్లయప్ప, ఏఎస్ఐలు రమణ చంద్రశేఖర్,కానిస్టేబుల్లు వెంకటేష్ నాయక్, హరినాథ్ త్రివేణి తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - నల్లమాడ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆదేశాలు మేరకు జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు గురువారం స్థానిక 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఎంపీడీఓ గంధం శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, మెడికల్ ఆఫీసర్ బాబ్జాన్, ఆస్పత్రి కమిటీ మెంబర్ బుట్టి నాగభూషణం నాయుడు, పంచాయతీ కార్యదర్శి దాదా సాబ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యవసర మందులకు జీరో శాతం, సాధారణ మెడిసిన్స్ 18 నుంచి 5% కు, శతస్కో ప్ గ్లూకోమీటర్లకు 12 నుంచి ఐదు శాతం, థర్మ మీటర్లు 18 నుంచి 5% మెడికల్ ఆక్సిజన్, 12 నుంచి ఐదు వరకు రోగ నిర్ధారణ కిట్లు 12 నుంచి ఐదుకు కళ్ళజోడులు టెస్టులు 28 నుంచి ఐదు శాతం, వైద్య పరికరాలు 18 నుంచి 5%, ఆరోగ్య బీమా 18 నుంచి జీఓ శాతం, ఆయుర్వేదిక్ హెూమియో యురాని మందులకు 12 నుంచి ఐదు శాతం, ఈ విషయాలను ఫార్మసిస్టులు గమనించాలన్నారు. మందుల షాప్ కి వెళ్లి ప్రతి ఒక్కరు గమనించి జీఎస్టీ గురించి ఆరా తీయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, హాస్పటల్ సిబ్బంది, ఫారంసిస్టులు ,మెడికల్ స్టోర్ సిబ్బంది, మెడికల్ స్టోర్ యజమానులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత ఉపకరణముల ఎంపిక శిబిరం

విశాలాంధ్ర-శెట్టూరు: మండల కేంద్రం నందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆలిమ్కో కంపెనీ వారి ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణముల ఎంపిక శిబిరం, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యుడిఐడి కార్డ్ ఎంపిక శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారులు శ్రీధర్, ఓబులపతి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన దివ్యాంగుల ఉచిత ఉపకరణముల శెట్టూరు, బ్రహ్మసముద్రం మండలాల 0-18 సంవత్సరంలోగా పిల్లలకు వీల్ చైర్, ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు, బుద్ధి మాంధపు కిట్లు, రోలేటర్ అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులను ఉపయోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయ ఫిరోజ్ ఖాన్, మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్,బిజెపి మండల అధ్యక్షుడు నాగరాజ్ యాదవ్ బిజెపి సోషల్ మీడియా అధ్యక్షుడు నగేష్, స్కూల్ కమిటీ చైర్మన్ తిప్పేస్వామి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఆడపిల్లలందరూ అన్ని రంగాల్లో రాణించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని గణేష్ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు అంతర్జాతీయ బాలికల దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 ప్రసాద్, ఇన్చార్జ్ ఎంపీడీవో రమణా రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శంకర్ రెడ్డి, టిడిపి మాజీ కన్వీనర్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు,అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోధ నేతల సిబ్బంది ఆవేదన

విశాలాంధ్ర- గార్లదిన్నె: బోధకులకు మితిమీరిన బోధ నేతర కార్యక్రమాల వలన బోధనా సమయం హరించుకుపోతున్నదని, ఉపాధ్యాయులకు కూడా బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని పలు దఫాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా, ఏమాత్రం పట్టించుకోనందున అక్టోబర్ 7వ తేదీ విజయవాడ ధర్నా చౌక్ నందు ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన "పోరుబాట" కార్యక్రమంలో బోధనేతర పనులను 2025 అక్టోబర్ 10వ తేదీ నుండి బహిష్కరించాలని, కేవలం బోధనకే పరిమితమై బోధనలో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు.నగర ఫ్యాక్టో నాయకులు రామాంజనేయులు శ్రీనివాసులు, ఓబులేసు,నారా నాయక్ ,ఫణిభూషణ్, తులసి రెడ్డి జనార్ధన్ ఆదిశేషు, భాగ్యరాజు యుగంధర్ గోవర్ధన్ విరుపాక్షి గౌడ్ మల్లికార్జున నాగభూషణంలు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ సీజ్

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలంలోని ఓబులాపురం గ్రామ శివారులో గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. హిర్దేహాల్ వైపు నుండి బళ్లారి వైపు వస్తున్న టిప్పర్ను ఆపి చెక్ చేయగా ఎటువంటి బిల్లులు లేకపోవడంతో టిప్పర్ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

శాంతిభద్రతపై ప్రత్యేక నిఘా ఉంచండి

విశాలాంధ్ర - అగళి : మండలంలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్థానిక పోలీసులకు సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ను గురువారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎస్పి స్టేషన్ సిబ్బంది వివరాలు కేసుల వివరాలను సిఐ రాజ్ కుమార్, ఎస్ఐ వీరేష్ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రికార్డులను పరిశీలించారు, ఎస్పి వెంట డీఎస్పీ నర్సింగప్ప, సిఐ రాజకుమార్ ఎస్సై వీరేష్ ఏఎస్ఐలు శ్రీరాములు బషీర్ కానిస్టేబుల్,నాగరాజ్, శివ కుమార్, మహిళా కానిస్టేబుల్, తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వీధి కుక్కలు పోరు.. భయాందోళనలలో ప్రజలు

విశాలాంధ్ర-నల్లమాడ: మండలం కేంద్రంలో వీధి కుక్కలు పోరు ఇంతా అంత కాదు వీధి కుక్కలు మందలు మందలుగా పురవీధులలో నిత్యం తిరుగుతూ ఉండడం వలన ద్విచక్రవాహన ఛోదకులు, చిన్నపిల్లల సైతం బయాంధోలనకు గురౌతున్నారు. దీంతో చిన్నపిల్లలు కనపడితే చంపేస్తాయని తల్లి,తండ్రులు భయపడుతున్నారు. పంచాయతి పాలకులు, పంచాయతి కార్యదర్శి, పశువైద్యాధి కారులు చొరవ తీసుకుని వీధి కుక్కలు పోరు తగ్గించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కార్యకర్త మృతి.. పరామర్శించిన మంత్రి



విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణం బోయపేట వీధి నందు టీడీపీ నాయకుడు బూత్ కన్వీనర్ శ్యాపురం రాము, యొక్క తండ్రి శంకరప్ప ఇటీవల గుండెపోటుతో మరణించినందున వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, బాధిత కుటుంబానికి టీడీపీ ఎల్లవేళలా అండగా ఉంటామని మంత్రి పేర్కొన్నారు. మంత్రితోపాటుగా కూటమి నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాలకు లబ్ధి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని వజ్రాల పేట, నుండి అంబేద్కర్ సర్కిల్, దర్గా సర్కిల్, నుండి బోయపేట, వరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందని దీంతో ప్రభుత్వానికి 8 వేల కోట్ల రూపాయలు భారం పడిందని మంత్రి వెల్లడించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవ్ కార్యక్రమాన్ని కూటమి నాయకులతో కలిసి నిర్వహించారు. మంత్రితోపాటుగా కూటమి నాయకులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

విశాలాంధ్ర - హిందూపురం : రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ, టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆదేశాల మేరకు జీఎస్టీ 2.0 - సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేరుతో అవగాహన కార్యక్రమం బిఐటి పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎలోక్యూషన్ పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఏ. రమేష్ మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 వంటి పన్ను సంస్కరణలు విద్యార్థులకు ఆర్థిక వ్యవస్థపై లోతైన అవగాహన కల్పిస్తాయని, జీఎస్టీ 2.0 ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను మరింత సమర్థవంతంగా మలచవచ్చని అన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో ఆర్థిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని కళాశాల చైర్మన్ డాక్టర్ పి.డాక్టర్ పి.చంద్రమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు మండల కేంద్రంలో గురువారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత భాయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రమణమూర్తి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలపై,బాలికల హక్కులు, పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అందుతుంది అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా హై స్కూల్ నుండి దిగువ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓజ చంద్రకుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శశికళ, ఉర్దూ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, వాసవ్య మహిళా మండలి సంస్థ సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికల వికాసంపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని హెూట్టేబెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆవినకుంట కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గురువారం ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి సంయుక్తంగా, ఐసిడిఎస్ ఆదేశాల మేరకు కేజీబీవీ ప్రిన్సిపాల్ మున్వర్ జాన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి ఆధ్వర్యంలో కిషోర్ బాలిక వికాసంపై విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆయా పాఠశాలలో కిషోర్ బాలికలకు ఎస్సే రైటింగ్ రాయించారు అందులో బాగా రాసిన కిషోర్ బాలికల విద్యార్థులకు మొదటి బహుమతి రెండవ బహుమతిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. బహుమతులను ఈ నెల 10వ తేదీన కిశోర బాలికల దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ సిబ్బంది గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయునట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు ఇందిరమ్మ భాగ్యమ్మ,గౌరమ్మ,లలిత భారతి విద్యార్థినిలు పాల్గొన్నారు.

శాంతిభద్రతపై ప్రత్యేక నిఘా ఉంచండి

విశాలాంధ్ర-రొళ్ల: కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన రొళ్ల మండలంలో శాంతి భద్రతల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్థానిక పోలీసులకు సూచించారు.మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ను గురువారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎస్పి స్టేషన్ సిబ్బంది వివరాలు కేసుల వివరాలను సిఐ రాజ్ కుమార్ ఏఎస్ఐ హీదాయత్తుల్లాను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు రికార్డులను పరిశీలించారు. ఎస్పి వెంట డీఎస్పీ నర్సింగప్ప సిఐ రాజకుమార్,ఏఎస్ఐ హీదాయత్ తుల్లా కానిస్టేబుల్ షఫీ జగన్నాథ్, తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోశని ప్రభుత్వ హాస్పిటల్ నందు హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ.రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సూపర్ జిఎస్టి ప్రజల ఆరోగ్యానికి పెద్ద ఊరట, ఆరోగ్యం, జీవితం కోసం సూపర్ ఆదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్ పెక్టర్ మాధవి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, వడ్డే కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ.లక్ష్మీ రామ్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ చెన్నమ్మ, డ్రగ్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



విశాలాంధ్ర-ఉరవకొండ: ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా ప్రథమ మహాసభలు ఈనెల 16,17 తేదీలలో ఉరవకొండలో జరుగుతాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందు, సిద్దు తెలిపారు. గురువారం మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగంలో ఉన్నవంటి సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటానికి ఈ మాసభలలో ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు తరుణ్, మండల అధ్యక్ష కార్యదర్శులు మధు, కుల్లాయి స్వామి, అశోక్, అరవిందు, అంజి, రేవంత్ కుమార్, రాజు, సోము, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి వాటిని సంరక్షించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: సమాజంలో ప్రతి వ్యక్తి తమ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పట్టణ సీఐ ఆరోహణరావు ప్రజలకు సూచించారు. గురువారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కె.వి. కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కొబ్బరి, నేరెడు, ఉసిరి, మామిడి తదితర మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ ఆరోహణరావు హాజరై కొబ్బరి మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆరోహణరావు మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పంటలు పండి ఆర్థికంగా వృద్ధి చెందుతారన్నారు. అంతేకాకుండా మొక్కలు పెంచడం వల్ల మొక్కల నుంచి వచ్చే కలప ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారి రామేశ్వర్ రెడ్డి, రోటరీ క్లబ్ సెక్రటరీ నవీన్ కుమార్ రోటరీ క్లబ్ సభ్యులు బాలసుబ్రమణ్యం, మద్దిలేట్య, సుబ్రహ్మణ్యం, కిషోర్, లక్ష్మీనారాయణ మహిళా రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కె. ప్రశాంతి సెక్రటరీ రషీదా, సవేరా, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

కంది పంటలో మెలుకువలు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంతో పాటు నిట్టూరు గ్రామంలోని రైతులకు జాతీయ ఆహార భద్రత మిషన్లో భాగంగా పంటలపై గురువారం శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకట రాముడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ కంది పంటలో సమగ్ర సస్యరక్షణపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ అధికారులు రమేష్ రాంబాబు యతీష నాగలక్ష్మి నిజాముద్దీన్, సాగర్, వర్ష పాల్గొన్నారు.

జిఎస్టీతో ప్రతి ఒక్కరికి లబ్ధి

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని హెల్త్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వం తగ్గించిన జిఎస్టితో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఈవోఆర్డి, డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీపై విద్యార్థులు అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వాణిజ్య కంప్యూటర్, అర్థశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.ఆదినారాయణ అధ్యక్షతన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్పై నీలి వెంకటేశులు, ఎం.సుధాకర్ పర్యవేక్షణలో చైతన్య ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలో భాగంగా జీఎస్టీ 2.0పై ప్ల కార్డ్స్ లను ప్రదర్శించి ఒకే దేశం-ఒకే పన్ను- ఒకే మార్కెట్ నినాదాలతో ర్యాలీ నిర్వహించి బైపాస్ సర్కిల్ నందు విద్యార్థులు మానవహారం వేసి జిఎస్టి 2.0లో ఉన్న సంస్కరణల ప్రయోజనాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. సిరాజ్ అలీ ఖాన్, డాక్టర్. జి.అయ్యన్న డాక్టర్ బి.వెంకటరాముడు, డాక్టర్. జె.కృష్ణవేణి, ఎం. పరమేష్, కే .ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా ఉత్సాహంగా నూతన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - హిందూపురం : గత ఏడు రోజులుగా 2025 డీఎస్సీలో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు హిందూపురం బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ తరగతులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో గురువారం, శుక్రవారంలో కౌన్సిలింగ్ జరుగుతున్న నేపథ్యంలో, ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా నూతన ఉపాధ్యాయులు గడిపారు. ఈ సందర్భంగా గ్రూపు ఫోటోలు తీసుకుంటూ సంతోషంగా గడిపారు. దీనికి తోడు శిక్షణ తరగతుల్లో వారు నేర్చుకున్న విషయాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో కూడా ఎక్కడికి వెళ్లిన క్రమశిక్షణతో పనిచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, శేషాచలం, ప్రసన్న లక్ష్మి, భారత్ విద్యా సంస్థ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు ఈశ్వర్ రెడ్డి, నాగవేణి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణం లోని బోయగేరి ప్రధాన రహదారి నుండి షేర్ ఖాన్ మసీదు వెనుక భాగం వరకు 30 లక్షల రూపాయల నిధులతో పూర్తిచేసిన డ్రైనేజ్ కాలువను పరిశీలించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత, ఈ సందర్భంగా కాలవ నిర్మాణం పూర్తి కావడంతో డ్రైనేజీ సమస్య పూర్తిగా తీరిందని ఆనందం వ్యక్తం చేసి మంత్రి సవితమ్మకు ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు. ఆర్డిఓ ఆనంద్ రావు మున్సిపల్ కమిషనర్ సతీష్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల కేంద్రంలోని రహదారులు భవనాలు అతిథి గృహం నందు పెనుకొండ, రొద్దం మండల అధికారుల తో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంల చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కూటమీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేసిన అభివృద్ధి భవిష్యత్ లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి చర్చించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖల మంత్రి సవితమ్మ ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని,అర్హుల గుర్తింపులో పక్షపాతం వద్దు, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని తెలిపారు.ప్రధానమైన విద్యుత్,రెవెన్యూ,హౌసింగ్,శానిటేషన్, రక్షిత మంచినీరు, ప్రజారోగ్యంతో పాటు అత్యవసర సేవలు పట్ల యుద్ధప్రాతిపదికన స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలము చెందిన అన్ని శాఖల అధికారులు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.